74 వేల దిగువకు పసిడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. వరుసగా మూడోరోజు బుధవారం కూడా ధరలు దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు పెరిగినప్పటికీ దేశీయంగా ధరలు తగ్గుముఖం పట్టడం విశేషం. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.74 వేల దిగువకు పడిపోయింది. తులం ధర రూ.450 తగ్గి రూ.73,600గా ఉన్నది. అంతకుముందు ఇది రూ.74,050గా ఉన్నది. బంగారంతోపాటు వెండి భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,650 తగ్గి రూ.83,600గా నమోదైంది. అంతకుముందు ఇది రూ.85,250గా ఉన్నది. ధరలు అధికంగా ఉండటంతో కొనుగోలు పూర్తిగా నిలిచిపోయాయని ట్రేడర్ వెల్లడించారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా తగ్గి 2,519.80 డాలర్లకు దిగిరాగా, వెండి 28.40 డాలర్ల వద్ద ఉన్నది.

నిఫ్టీ ర్యాలీకి బ్రేక్

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

ముంబై, సెప్టెంబర్ 4: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, బ్యాంకింగ్, మెటల్ రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్‌కు తోడు అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ప్రారంభంలోనే 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 202.80 పాయింట్లు కోల్పోయి 82,352.64 వద్ద స్థిరపడింది. ఆసియా మార్కెట్లు కుప్పకూలుతుండటం మార్కెట్లో అమ్మకాలు పోటెత్తాయి. ఫలితంగా దేశీయ మదుపరులు కూడా లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోసూచీ నిఫ్టీ వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. గత 14 రోజులుగా లాభాల్లో కదలాడిన నిఫ్టీ 81 పాయింట్లు కోల్పోయింది. ఇంట్రాడేలో 200 పాయింట్లకు వరకు నష్టపోయిన ఈ సూచీ చివరకు 81.15 పాయింట్లు కోల్పోయి 25,198.70 వద్ద నిలిచింది. గత 14 సెషన్లలో నిఫ్టీ 1,141 పాయింట్లు లేదా 4.59 శాతం లాభపడిన విషయం తెలిసిందే. అమెరికా తయారీ రంగం బలహీనంగా ఉన్నట్లు వచ్చిన సంకేతాలు ప్రపంచ మార్కెట్లపై తీవ్ర స్థాయిలో ప్రతికూల ప్రభావం చూపిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

విద్యుత్తు సర్‌చార్జీలతో పరిశ్రమలు విలవిల

ఒక్కో యూనిట్‌పై రూ.1.40 భారం • బకాయిలపై 18 శాతం వడ్డీ వసూలు • ఇలాగైతే నడపలేమంటున్న ఇండస్ట్రీ వర్గాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు దెబ్బకు పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి. సర్‌చార్జ్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టమున్నట్లు వడ్డిస్తుండటంతో పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందుతున్నారు. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తుపై అదనపు సర్‌చార్జ్ పేరుతో ఒక్కో యూనిట్‌కు రూ.1.40 వసూలు చేస్తున్నారు. ఇక బకాయిలపై కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ పేరుతో 18 శాతం వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తుండటంతో పరిశ్రమవర్గాలు లబోదిబోమంటున్నాయి. పరిశ్రమలు ప్రభుత్వ సంస్థల నుంచే కాకుండా ప్రైవేటు కంపెనీల నుంచి ఓపెన్ యాక్సెస్ పద్ధతిలో విద్యుత్తు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రస్తుతం ఓపెన్ యాక్సిస్ పద్ధతిపై నిషేధం ఉండగా, ఇప్పటికే ఈ విధానంలో విద్యుత్తును కొనుగోలు చేస్తున్న పరిశ్రమల నుంచి సర్‌చార్జ్‌తో పాటు స్టాండర్డ్ అడిషనల్ సర్‌చార్జ్ పేరుతో అదనంగా ఒక్కో యూనిట్‌పై రూ.1.40 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇది పరిశ్రమలకు తలకుమించిన భారంగా మారింది. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తు కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని, అదనపు సర్‌చార్జిని ఎత్తివేయాలని పరిశ్రమవర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. వివిధ కారణాలతో మూతపడిన పరిశ్రమల విద్యుత్తు బకాయిలు భారీగా పేరుకుపోయాయి. ఆ బకాయిలపై 18 శాతం వడ్డీ భారాన్ని మోపుతున్నారు. నష్టాలతో మూతపడిన చాలా పరిశ్రమలు ఇప్పుడు మళ్లీ ప్రారంభించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ముందుగా తమ బకాయిలు తీర్చాలని విద్యుత్తు సంస్థలు పట్టుబడుతున్నాయి. వన్ టైమ్ సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెట్టి విద్యుత్తు బకాయిలను పరిష్కరించాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

విద్యుదుత్పత్తికి అనుమతించండి

ఐఎస్‌టీఎస్(ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం) పథకం కింద కేంద్రం రూఫ్‌టాప్ సోలార్ ఎనర్జీకి భారీగా రాయితీలు అందిస్తున్నది. అయితే మన రాష్ట్రంలో రూఫ్‌టాప్ విద్యుత్తును ఒక మెగావాట్ సామర్థ్యం వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. కాగా, దీన్ని ఐదు మెగావాట్ల సామర్థ్యానికి పెంచుకునేందుకు వీలుగా తమకు నిరభ్యంతర ధృవపత్రం(ఎన్‌ఓసీ) ఇవ్వాలని పరిశ్రమాధిపతులు కోరుతున్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఏపెన్ యాక్సిస్ గ్రీన్ పాలసీకి సంబంధించి మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు. అలాగే, పరిశ్రమల్లో బాయిలర్ల ద్వారా విడుదలయ్యే వేడి వాయువుల (డబ్ల్యూహెచ్‌ఆర్‌బీ-వేస్ట్ హీట్ రికవరీ బాయిలర్స్)నుంచి విద్యుత్తు తయారుచేసుకునే అవకాశం కూడా కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వాయువులను చల్లార్చి గాలిలోకి వదలాల్సి వస్తున్నదని, దీనివల్ల అదనంగా నిర్వహణ భారం పడుతున్నదని చెబుతున్నారు. తమకు అనుమతిస్తే ఎవరి పరిశ్రమలో వారు కొంత మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే వీలు కలుగుతుందని అంటున్నారు. విద్యుత్తుకు సంబంధించి వివిధ సమస్యలపై ఇటీవల తాము టీజీ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీకి వినతి పత్రం సమర్పించినట్టు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. తమ వినతులు పరిష్కరించకుంటే మునుముందు పరిశ్రమలు కొనసాగించడం మరింత కష్టమవుతుందని వారు వివరించారు.

నేటి నుంచే ఏఐ గ్లోబల్ సమ్మిట్

హెచ్ఐసీసీలో రెండ్రోజులు అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై దేశంలో తొలిసారి జరుగనున్న అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్ సిద్ధమైంది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న ఈ సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. రెండ్రోజులపాటు జరిగే ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి దాదాపు 2 వేల మంది ఐటీ రంగ నిపుణులు రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఏఐ సిటీ ప్రాజెక్టుపై ఈ సదస్సులో ప్రత్యేక ప్రకటన చేసే అవకాశం ఉన్నది. ఈ సదస్సులో భాగంగా ఏఐ స్టార్టప్ షోకేస్‌ను ప్రారంభించనున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఇండియా-ఇండియా ఏఐ 2047' అనే అంశంపై నాస్‌కామ్ ప్రెసిడెంట్ దేబాంజీ ఘోష్ కీలక ప్రసంగం చేయనున్నారు. 'మేకింగ్ జనరేటివ్ ఏఐ రియల్ ఫర్ భారత్' అనే అంశంపై చర్చించనున్నారు. దాదాపు 25 అంశాలపై ఐటీ రంగ నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వెంచర్ క్యాపిటలిస్టులు ప్రసంగించనున్నారు.

ప్రతి ఒక్కరికి కృత్రిమ మేధస్సు

'ప్రతి ఒక్కరికి కృత్రిమ మేధస్సు' అనే ఇతివృత్తం (థీమ్)తో నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన ఏఐ రంగ ప్రముఖులు, సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఏఐ రంగం అభివృద్ధికి దోహదం చేసే ఆలోచనలను పరస్పరం పంచుకోవడంతో పాటు భవిష్యత్తు అవకాశాలు, కొత్త ఆవిష్కరణలపై చర్చించనున్నారు. హైదరాబాద్‌లో నిర్మించనున్న ఫోర్త్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రసంగించనున్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు, ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి పెట్టుబడులను ఆహ్వానించేందుకు ఈ సదస్సు వేదికగా నిలవనున్నది. ఏఐ రంగంపై రోడ్ మ్యాప్‌ను ఈ సదస్సులో విడుదల చేయనున్నారు.

ఈ-జెన్‌సిస్‌లో నాట్కోకు వాటా

హైదరాబాద్, సెప్టెంబర్ 4: అమెరికాకు చెందిన బయోఫార్మా ఈ-జెన్‌సిస్‌కు చెందిన 40 మిలియన్ల షేర్లను కొనుగోలు చేసింది నాట్కో ఫార్మా. ఇందుకోసం సంస్థ 8 మిలియన్ డాలర్లు(రూ.70 కోట్లకు పైగా) నిధులు వెచ్చించింది. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్, కాలేయ వైఫల్యాలకు సంబంధించి ఔషధాల తయారీలో ఈ-జెన్‌సిస్ అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్నది.

సెబీ చీఫ్‌పై ఉద్యోగుల ఫిర్యాదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీలో అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. సెబీ చీఫ్‌పై ఏకంగా ఉద్యోగులు ఆర్థిక మంత్రిత్వ శాఖ వద్ద మొరపెట్టుకున్నారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం, అనవాయితీగా మారిపోయిందని ఆగస్టు 6న రాసిన లేఖలో పేర్కొన్నారు. గ్రూపు సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతి నిమిషం టీం సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మానసికంగా కుంగిపోతున్నామని, వర్క్-లైఫ్‌ని బ్యాలెన్స్ చేయలేకపోతున్నామని వెల్లడించారు. మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేకనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు వెల్లడించారు.

ఏ బ్యాంక్ నుంచైనా పింఛన్

దేశవ్యాప్తంగా పెన్షనర్లకు ఊరట

కేంద్రీకృత పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌కు ఆమోదం

వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి

కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవియా



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: పెన్షనర్లకు శుభవార్త. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) నిర్వహిస్తున్న ఉద్యోగుల పింఛన్ పథకం (ఈపీఎస్) 1995లో ఉన్న పెన్షనర్లు త్వరలో దేశవ్యాప్తంగా ఏ బ్యాంక్ లేదా శాఖ నుంచైనా తమ పెన్షన్‌ను తీసుకోవచ్చు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ సదుపాయం అమల్లోకి వస్తుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఈపీఎస్ 1995 కోసం ప్రతిపాదించిన కేంద్రీకృత పెన్షన్ పేమెంట్ సిస్టమ్ (సీపీపీఎస్)కు మాండవియా నేతృత్వంలోని ఈపీఎఫ్‌వో ట్రస్టీల సెంట్రల్ బోర్డు ఆమోదం తెలిపినట్టు కార్మిక మంత్రిత్వ శాఖ సైతం ఓ ప్రకటన విడుదల చేసింది.

పింఛన్ కోసం తిప్పలుండవు

'సీపీపీఎస్ ఆమోదం ఈపీఎఫ్‌వో ఆధునికీకరణలో ఓ కీలక మైలురాయి. దేశంలోని ఏ బ్యాంక్ నుంచైనా లేదా ఏ బ్యాంక్ శాఖలోనైనా తమ పెన్షన్‌ను పొందే వెసులుబాటు పెన్షనర్లకు సీపీపీఎస్ ఇస్తున్నది. దీంతో పెన్షన్ల కోసం తిరిగే తిప్పలు, ఎదురుచూసే పరిస్థితులు, ఇతరత్రా సమస్యలు పింఛన్‌దారులకు తప్పనున్నాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఎంతగానో కలిసి రానుంది. పదవీ విరమణానంతర జీవితం మరింత బాగుంటుంది. పింఛన్ పంపిణీని ప్రభావవంతంగా, వేగవంతంగా చేస్తున్నాం' అని సదరు ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈపీఎఫ్‌వో సభ్యులకు, పెన్షనర్లకు మరింత మెరుగైన సేవల్ని అందించే దిశగా తాము చేపట్టిన చర్యలు ఫలప్రదం అవుతున్నాయన్న ఆనందాన్నీ మాండవియా వ్యక్తం చేశారు.

ఆధార్ ద్వారా చెల్లింపులు

ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ఏబీపీఎస్)కూ సీపీపీఎస్ మార్గం సుగమం చేయనుందని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ అంటున్నది. ఈపీఎఫ్‌వో చేపట్టిన ఐటీ ఆధునికీకరణ ప్రాజెక్ట్.. సెంట్రలైజ్డ్ ఐటీ ఎనబుల్డ్ సిస్టమ్ (సీఐటీఈఎస్ 2.01) తొలి దశ కింద సీపీపీఎస్‌ను తెచ్చామని, దీని ద్వారానే మలి దశలో ఏబీపీఎస్‌ను తెస్తామని చెప్తున్నది. నిజానికి ఇప్పుడున్న పెన్షన్ పంపిణీ ప్రక్రియ ఈపీఎఫ్‌వో జోనల్/ప్రాంతీయ కార్యాలయాల ఆధారంగా నడుస్తున్నది. కేవలం 3-4 బ్యాంకులతోనే ఇవి ప్రత్యేక ఒప్పందాలను చేసుకున్నాయి. దీంతో ఆయా బ్యాంకులు, శాఖల ద్వారానే పింఛన్ల పంపిణీ ఉంటున్నది. ఫలితంగా ఇతర బ్యాంకుల్లో ఖాతాలున్న పెన్షనర్లకు సమస్యలు తప్పడం లేదు. సీపీపీఎస్‌తో ఇక ఈ కష్టాలన్నీ తీరుతాయని కార్మిక శాఖ అంటున్నది. అంతేగాక పింఛన్ పంపిణీ కయ్యే ఖర్చూ తగ్గుతుందని ఈపీఎఫ్‌వో భావిస్తున్నది.

- సీపీపీఎస్‌తో ఈపీఎఫ్‌వోలో అడ్వాన్స్‌డ్ ఐటీ, బ్యాంకింగ్ టెక్నాలజీలు.
- పెరుగుతున్న డిజిటలైజేషన్‌తో దేశవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ వేగవంతం.
- ఒక ఆఫీస్ నుంచి మరో ఆఫీస్‌కు పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను బదిలీ అక్కర్లేదు.
- ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పెన్షనర్ వెళ్లినా ఏ రకమైన సమస్యలుండవు.
- బ్యాంక్ లేదా బ్యాంక్ శాఖలను మార్చుకోవాల్సిన అవసరం పెన్షనర్లకు రాదు.
- పెన్షన్ మొదలయ్యేటప్పుడు వెరిఫికేషన్ కోసం బ్యాంక్ శాఖలకు వెళ్లనక్కర్లేదు.
- పెన్షనర్ల ఖాతాలు ఏ బ్యాంక్ శాఖల్లో ఉన్నా అందులోనే పింఛన్ మొత్తాలు జమ.
- రిటైర్మెంట్ తర్వాత సొంత ప్రాంతాలకు వెళ్లే పెన్షనర్లకు గొప్ప ఊరట.
- సీపీపీఎస్‌తో 78 లక్షలకుపైగా ఈపీఎస్-95 పెన్షనర్లకు ప్రయోజనమన్న అంచనా.
- పెన్షనర్లకు యూజర్-ఫ్రెండ్లీ అనుభవం దక్కుతుందన్న ఆశాభావాన్ని కనబరుస్తున్న కార్మిక శాఖ.

తయారీ రంగంలో భారత్‌కు 'చిన్న' దెబ్బ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: జీడీపీ పెరుగుదలలో ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న భారత్.. తయారీ రంగంలో మాత్రం కొన్ని చిన్న దేశాల కంటే వెనుకబడిపోతున్నట్టు ప్రపంచ బ్యాంక్ తెలియజేసింది. రెడిమేడ్ దుస్తులు, తోలు, వస్త్ర, పాదరక్ష ఎగుమతుల్లో బంగ్లాదేశ్, వియత్నాంలు భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నది. 2022లో భారత్ వాటా 3.5 శాతంగా ఉంటే.. బంగ్లాదేశ్ 5.1 శాతంతో, వియత్నాం 5.9 శాతంతో ఉన్నట్టు తెలిపింది. 2013లో భారత్ 4.5 శాతం వాటాను అందుకున్నా.. తర్వాతి కాలంలో ఇంకా దిగజారిందన్నది. ఇక చైనా నుంచి తరలిపోతున్న పరిశ్రమల్ని భారత్ అందిపుచ్చుకోవాలంటే పన్నుల భారం తగ్గించాలని, వాణిజ్య ఒప్పందాలనూ సవరించుకోవాల్సి ఉంటుందని ప్రపంచ బ్యాంక్ అభిప్రాయపడింది. అప్పుడే మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరగలవన్నది.

బ్రెయిలీలో స్టార్ పాలసీ

చెన్నై, సెప్టెంబర్ 4: అంధులు, అంధత్వ సమస్యలున్నవారి కోసం ప్రముఖ ప్రైవేట్ రంగ ఆరోగ్య బీమా సంస్థ స్టార్ హెల్త్.. తొలిసారి బ్రెయిలీ లిపిలో ఓ బీమా పాలసీని బుధవారం ప్రారంభించింది. 'స్పెషల్ కేర్ గోల్డ్' పేరుతో దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పాలసీతో ఆరోగ్య సమస్యలున్న అంధులకు సమగ్ర కవరేజీ లభిస్తుందని, తమ ఆరోగ్య బీమా సమాచారాన్ని వారు సొంతంగా తెలుసుకోవచ్చని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ అన్నారు. అలాగే ఆరోగ్య బీమా ఏజెంట్లకూ లాభించగలదన్న ఆశాభావాన్ని కనబర్చారు.

రజిస్ట్రీ సం. డీ.ఎల్.- 33004/99 REGD. No. D. L. 33004/99

भारत का राजपत्र
భారత రాజపత్రం

సీ.జీ.-డీ.ఎల్.-అ.-30082024-256767
సీజీ-డీఎల్-ఇ-30082024-256767
असाधारण
విశేష సంచిక
भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)
प्राधिकार से प्रकाशित
అధికారం చే ప్రకటించబడినది

सं. 3344] नई दिल्ली, बृहस्पतिवार, अगस्त 29, 2024/भाद्र 7, 1946
నం. 3344) న్యూ ఢిల్లీ, గురువారం, ఆగస్టు 29, 2024/భాద్ర 7, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూ ఢిల్లీ, 29 ఆగస్టు, 2024

S.O. 3678 (E) జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3Aలోని సబ్ సెక్షన్ (1) (అట్ మీదట సదరు చట్టంగానిర్దేశించబడినది) ద్వారా సంక్రమించిన అధికారాన్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో (అదిలాబాద్ రాష్ట్రంలోనిది, ఆర్మూర్) కి.మీ. 29.1 నుండి కి.మీ. 66 వరకు భూమి సమగ్రపరుచుట కొరకు యాజమాన్య హక్కులను (సర్వీస్ నేషనల్ హైవేస్) నేషనల్ హైవేస్ ఫీజ్ రూల్స్, 2008 నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు అథరైజ్ చేయడం కొరకు పెద్దమొత్తంలో ఆస్తులను సంపాదించడం ప్రతిపాదించబడినదని సంతృప్తి నొందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశ్యాన్ని దీనిద్వారా ప్రకటిస్తోంది.

సంబంధిత భూమిని ప్రభావితమయిన ఏ వ్యక్తి అయినా, అభ్యంతరాలు గనుక ఏవైనా ఉన్నట్లయితే ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3Dలోని సబ్ సెక్షన్(1) క్రింద పైన తెలిపిన ఉద్దేశాలకు సదరు భూమి వినియోగానికి అభ్యంతరాన్ని తెలపవచ్చును.

అట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అయిన ఉపన్యాస కిలకపరి, ఆర్మూర్ వారికి ప్రత్యేకంగా వ్రాయబడినదై గనుక అభ్యంతరాలు సమర్థ ప్రాధికారి అయిన ఉపన్యాసకులకు చేరేలా వ్యక్తిగతంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా తెలియజేయబడును అని అభ్యంతరాలు దాఖలు చేసిన వ్యక్తి స్పష్టంగా పేర్కొనవలెను మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను ఆమోదించవచ్చు లేదా ఆమోదించలేకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3G(1) లోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారి ఇచ్చినదే ఏ ఉత్తర్వు అయినా తుదిగా పరిగణించబడును.

ఈ ప్రచురణ పరిధిలో పబ్లిక్ నోటీసు భూమి స్వాధీన మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు అన్ఆక్షిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో (అదిలాబాద్ రాష్ట్రానిది, ఆర్మూర్) కి.మీ. 29.1 నుండి కి.మీ. 66 వరకు భూమి స్వాధీనములో ఎన్‌హెచ్-63లో ఉన్న రట్టడాలలో లేదా రట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

(F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A)
అజయ్ కుమార్ సింగ్, డిప్యూటీ సెక్రటరీ

ఉత్తర: నిజామాబాద్
ప్రచురణ తేదీ: 29-08-2024
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showfile.cshtml?TAB=bCFfVChyZWVBX2/phGVn&fk=bmSKaWr/pY2HlaWSaX2%&fkid=NjkzMTY=&FncHid=696651199

రెమ్యా, డిప్యూటీ అధికారి,
సమ సమర్థ ప్రాధికార భూసేకరణ, NHAI, ఆర్మూర్ (NH-63)

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్, పునియా పోటీ!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: భారత రెజ్లర్లు వినేశ్ ఫోగట్, భజ్‌రంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు! బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కలుసుకొని చర్చలు జరిపారు. త్వరలో జరుగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఇరువురు రెజ్లర్లు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయబోతున్నట్టు వార్తలు వెలువడ్డాయి. కాగా, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. జులానా నియోజకవర్గం నుంచి వినేశ్ ఫోగట్, బాద్లి స్థానం నుంచి భజ్‌రంగ్ పునియా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ విషయమై రాహుల్‌గాంధీతో వారు చర్చించినట్టు తెలిసింది.

మొసలి తాత హెన్రీ

ఆరుగురు భార్యలు.. 10 వేల సంతానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: వయసు 123 ఏండ్లు.. పొడవు 16 అడుగులు.. బరువు 700 కేజీలు.. చూడగానే మినీ బస్సు సైజులో భారీ ఆకారంలో ఉన్న ఈ వర్ణన అంతా హెన్రీ అనే మొసలి తాత గురించి. తాత అని ఎందుకు పిలవాలంటే ప్రస్తుతం ప్రపంచంలో జీవించి ఉన్న మొసళ్లలో అత్యంత వృద్ధ మొసలిగా హెన్రీ రికార్డులకెక్కింది. అంతేకాదు, హెన్రీకి ఆరుగురు భాగస్వాములు, 10 వేల సంతానం అంటే ఆశ్చర్యమేస్తుంది. గత మూడు దశాబ్దాలుగా హెన్రీ స్కాట్ బర్గ్‌లోని ఒక మొసలి సంరక్షణ కేంద్రంలో నివసిస్తున్నది. దాని పొడవు, వయసును తెలుసుకుని సందర్శకులు అబ్బురపడుతుంటారు. మనుషుల్ని తినే దాని చీకటి గతంతో పోలిస్తే, ప్రస్తుతం ఆకర్షణగా ఉన్న జూలో దాని స్థితి దర్జాగా ఉందని చెప్పవచ్చు. యునెస్కో ప్రపంచ హెరిటేజ్ కేంద్రం బోట్స్‌వానాలో 1900లో పుట్టిన హెన్రీ అనంతరం భయంకరమైన దంతాలతో, భారీ ఆకారంతో భయపెట్టేది. అప్పట్లో బోట్స్‌వానాలో స్థానిక గిరిజనులను భయభ్రాంతులను చేసేది. అంతేకాక అక్కడి పిల్లలకు తీవ్ర ముప్పుగా ఉండేది. దాంతో రక్తం రుచి మరిగిన ఈ మొసలి బారి నుంచి రక్షించాలంటూ గిరిజనులు వేటగాడు సర్ హెన్రీ న్యూమన్‌ను వేడుకున్నారు. అయితే అతడు దానిని చంపకుండా జీవితాంతం బందీగా చేశాడు. ఆయనే ఆ మొసలికి హెన్రీ అని పేరుపెట్టాడు.

సీసా గుంజుడే గుంజుడు

- మద్యంపై ఖర్చులో తెలంగాణ టాప్
- లిక్కర్‌పై తలసరి ఖర్చు రూ.1,623
- సీఎంఐఈ అధ్యయనంలో వెల్లడి

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజలు సీసాలకు సీసాల మద్యాన్ని గుంజుతున్నారు. మద్యంపై ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటమే దీనికి నిదర్శనం. ఈ విషయం కన్జూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే(సీఎంహెచ్ఎస్) పేరిట సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సీఎంఐఈ) సంస్థ చేసిన తాజా సర్వేలో వెల్లడైంది. ప్రస్తుత ధరలను బట్టి ఏడాదికి తెలంగాణలో ఒక్కో పౌరుడు మద్యంపై సగటున ఖర్చు చేస్తున్న మొత్తం రూ.1,623గా ఉన్నట్టు వెల్లడైంది. తెలంగాణ తర్వాత ఏపీ, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలు మద్యంపై ఎక్కువగా ఖర్చు చేస్తున్న రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. ఇదే సమయంలో బెంగాల్‌కు చెందిన వ్యక్తి ఏడాదికి సగటున మద్యంపై నాలుగు రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుండటం గమనార్హం.

మహిళలూ మద్యం ప్రియులే

మద్యం తాగే మహిళలు ఎక్కువగా ఉన్న టాప్-5 రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉన్నది. అరుణాచల్ ప్రదేశ్‌లోని మొత్తం మహిళా జనాభాలో 24 శాతం మంది మహిళలు మద్యం తాగుతున్నట్టు ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 నివేదిక వెల్లడించింది. అరుణాచల్ తర్వా